## లెఫ్టినెంట్ కర్నల్ వినయ్‌భానురెడ్డి విగ్రహావిష్కరణ

వినయ్‌భానురెడ్డి కాంస్య విగ్రహం

బొమ్మలరామారం, ఫిబ్రవరి 27 : మండల కేంద్రానికి చెందిన లెఫ్టినెంట్ కర్నల్ ఉప్పల వినయ్ భానురెడ్డి గత సంవత్సరం మార్చిలో అరుణచల్ ప్రదేశ్‌లోలో విధుల నిర్వహిస్తున్న క్రమంలో విమాన ప్రమాదంలో మరణించాడు. అతని కాంస్య విగ్రహాన్ని మండల కేంద్రంలో గుడిబావి చౌరస్తా వద్ద సోమవారం రాత్రి అతని కుటుంబ సభ్యులు ఆవిష్కరించారు.



మాట్లాడుతున్న ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి

## వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు కృషి

- ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 27: వైద్య ఆరోగ్యశాఖలో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు కృషి చేస్తామని ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజీవ రెడ్డి అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం ఐఎన్‌టీయూసీ 3194 సంఘం రాష్ట్ర 55వ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యోగులంతా ఐకమత్యంగా ఉన్నప్పుడే సమస్యల పరిష్కారం జరుగుతుందన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆయన కోరారు. రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్యాంసుందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించినప్పుడే అది ప్రజాప్రభుత్వం అవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు పాపయ్యగౌడ్, సత్యనారాయణగౌడ్, గోవింద్ రెడ్డి, వేణుగోపాల్‌గౌడ్, ప్రకాశ్, శ్రీనివాస్, రామేశ్వరి, నిర్మల, రామారావు, భూషన్, జమాలుద్దీన్, మల్లికార్జున్, మధుమోహన్, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, సుదర్శనగౌడ్, కృష్ణమోహన్‌గౌడ్, ప్రసాద్, వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, ఆంజనేయులు, సంతోష్, వెంకటయ్య, రవి, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.



ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

## వక్ఫ్‌భూములకు హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని ధర్నా

చౌటుప్పల్, ఫిబ్రవరి 27 : చౌటుప్పల్ లోని సర్వే నంబర్ 356తోపాటు ఇతర వక్ఫ్ భూములను సర్వే చేసి హద్దురాళ్లను ఏర్పాటు చేయాలని మంగళవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. వక్ఫ్‌భూముల పరిరక్షణ వేదిక కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వక్ఫ్ భూములను పరిరక్షించి కబ్జాదారులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షుడు జహంగీర్, వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్, ఇక్బాల్, లతీఫ్, పాషా, గౌస్, బండారు నర్సింహ, గోరేమియా, రహీం, రఫీ, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య పాల్గొన్నారు.

2కే రన్‌నిర్వహిస్తున్న లీడ్ బ్యాంకు ఉద్యోగులు

## ఆర్థిక అక్షరాస్యతపై 2కే రన్

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 27: ఆర్థిక అక్షరాస్యత వారోత్సవంలో భాగంగా లీడ్, ప్రైవేట్ బ్యాంకుల ఉద్యోగుల ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద చేపట్టిన 2కే రన్‌ను లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీరామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైనాన్షియల్ లిటరసీ వీక్‌లో భాగంగా ఆర్‌బీఐ మార్గదర్శకాల మేరకు 2కే రన్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రైవేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

కొలనుపాక జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

## డ్రామా పోటీల్లో విజేతలకు అభినందన

ఆలేరు రూరల్, ఫిబ్రవరి 27 : ఇటీవల హైదరాబాద్‌లోని జీడిమెట్ల అనురాగ్ యూనివర్సిటీలో ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్పెల్ విజార్డ్ డ్రామా పోటీల్లో మండలంలోని కొలనుపాక జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి అందుకున్నారు. మంగళవారం వారిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్రయ్య, ఉపాధ్యాయులు సత్యవతి, లక్ష్మణ్‌నాయక్, అనీనా, ఖలీల్, స్వరూపా రాణి, రేష్మ పాల్గొన్నారు.

## 'నవాబ్ పేట రిజర్వాయర్ ద్వారా సాగునీరు అందించాలి'

గుండాల : నవాబ్‌పేట రిజర్వాయర్ ద్వారా రైతాంగానికి సాగునీరు అందించాలని కోరుతూ సీపీఐ జిల్లా నాయకుడు కుసుమని హరిశ్చంద్ర, మండల కార్యదర్శి అనంతుల రామచంద్రు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎండలు తీవ్రతరం కావడంతో భూగర్భజలాలు తగ్గి బోర్లు, బావుల్లో నీరు లేక పొలాలు ఎండిపోతున్నాయని, దాంతో రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అనంతరం రైతుబంధు సాయం అందించాలని తాసీల్దార్ జలకుమారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు అక్తర్‌పాషా, కొమురయ్య, శ్రీను, వెంకన్న, జోసెఫ్, స్వామి, సత్యనారాయణచారి, సంజీవ పాల్గొన్నారు.

# చేనేత పథకాలను యథావిధిగా కొనసాగించాలి

- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీధర్

సమావేశంలో మాట్లాడుతున్న చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీధర్

మోత్కూరు, ఫిబ్రవరి 27 : చేనేత కార్మికుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న చేనేత మిత్ర, చేనేత చేయూత, చేనేత బీమా పథకాలను యథావిధిగా కొనసాగించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ కోరారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని పద్మశాలీ కాలనీలో నిర్వహించిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నూలు, రంగు ధరలు పెరుగడంతో నేసిన వస్త్రాలు అమ్మకాలు లేక పూటగడవని పరిస్థితిలో జీవనం సాగిస్తున్న చేనేత కార్మికులను ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. జీఎస్టీ పేరుతో పన్నులు వేసి చేనేత కార్మికులను ఆగం చేస్తున్నాయని విమర్శించారు. గత ప్రభుత్వం నూలు కొనుగోలుపై 40 శాతం సబ్సిడీ ఇచ్చిందన్నారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలలుగా కొర్రీలు పెట్టి కార్మికులను ఆందోళనకు గురి చేస్తుందన్నారు. రెండు నెలల నుంచి కార్మికుల బ్యాంకు ఖాతాలో సబ్సిడీని జమ చేయడం లేదన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై జిల్లా కలెక్టరేట్ ఎదుట త్వరలో నిర్వహించనున్న ఆందోళనకు చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, నాయకులు కొక్కుల సత్యనారాయణ, పెండెం రాజారాం. నారాయణ, సత్తయ్య, పరశురాములు, శ్రీనివాస్, శ్రీరంగం రమేశ్ పాల్గొన్నారు.

## వైభవంగా సదాశివుడి ఆలయ వార్షికోత్సవం

హోమం నిర్వహిస్తున్న అర్చకులు

రామన్నపేట, ఫిబ్రవరి 27 : మండల కేంద్రంలోని ఎపార్వతీసమేత సదాశివ స్వామి దేవాలయ తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం కనులపండువగా నిర్వహించారు. హోమం చేశారు. సంచామృత పూర్వక రుద్రాభిషేకం చేశారు. సాయంత్రం స్వామివారి దివ్యకల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేడుకల్లో దేవగిరి సంతోషాచార్యులు, మామిళ్లపల్లి నటరాజ్, మఠం శశిధర్, తాటికొండ సూర్యనారయణ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

అనంతారం అంగన్‌వాడీలో చిన్నారులకు అక్షరాలు నేర్పిస్తున్న ఎంపీపీ నిర్మలావెంకటస్వామి

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 13 : మండలంలోని వడపర్తి, హనుమాపూర్, అనంతారం అంగన్‌వాడీ కేంద్రాలు, పీహెచ్‌సీ సబ్ సెంటర్లను భువనగిరి ఎంపీపీ నరాల నిర్మలా వెంకటస్వామి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అంగన్‌వాడీల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని సిబ్బందికి సూచించారు. అలాగే పీహెచ్‌సీ సబ్ సెంటర్లలో ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం అందించాలన్నారు. గ్రామాల్లోని డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరీలు, ఆశ వర్కర్లు, అంగన్‌డాడీ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పంటలు ఎండుతున్న రైతులను ఆదుకోవాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

సమావేశంలో మాట్లాడుతున్న జహంగీర్

వలిగొండ, ఫిబ్రవరి 27 : భూగర్భజలాలు అడుగంటి పంటలు ఎండుతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బునాదిగాని కాల్వ నీరులేక పూర్తిగా ఎండిపోవడంతో కాల్వ పరిధిలోని 10 గ్రామాల్లో భూగర్భజలాలు అడుగంటి పంటపొలాలు ఎండుతున్నాయని పేర్కొన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20 వేల నష్ట పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజయ్య, నర్సింహ, అనూరాధ, స్వామి, సురేందర్, రాంచంద్రం, శ్రీశైలంరెడ్డి, గణపతిరెడ్డి, కిష్టయ్య, గోపాల్ పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 27 : మండలంలోని నందనం గ్రామ పరిధిలోని సింగిరెడ్డిగూడెంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన మంగళవారం జరిగింది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. నందనం గ్రామానికి చెందిన కడమంచి మల్లయ్య ఇంట్లో కడమంచి కరుణాకర్ అనే వ్యక్తి భార్యతో కలిసి జీవిస్తున్నాడు. ఆయన పాత ఇనుప సామగ్రి వ్యాపారం చేస్తుండగా, భార్య ఫ్యాన్సీ ఐటమ్స్ అమ్ముతున్నది. మంగళవారం ఉదయం వారి పని కోసం వెళ్లిన సమయంలో కరెంటు షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైనట్లు గుర్తించారు. ఘటనలో రూ.1.20 లక్షల నగదుతోపాటు రూ.4 లక్షల విలువైన సామగ్రి దగ్ధమైనట్లు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ మాజీ సర్పంచ్ కడమంచి ప్రభాకర్ ప్రభుత్వాన్ని కోరారు.

## సమష్టిగా ఉంటే సమస్యలు పరిష్కారం

### జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు ధనుంజయ

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 27 : సమష్టిగా ఉంటే సమస్యలు పరిష్కారమవుతాయని జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు చిరందాస్ ధనుంజయ అన్నారు. మంగళవారం స్థానికంగా జరిగిన మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రొఫెషనల్ ట్యాక్స్ నోటీసు గురించి మాట్లాడుతూ.. ఆరు సంవత్సరాల ట్యాక్స్‌లో ప్రస్తుతం రెండేండ్ల ట్యాక్స్ చెల్లించి మిగతాది విడుతల వారీగా చెల్లించాలని సూచించారు. సమావేశంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశం, డైరెక్టర్ యాదిరెడ్డి, మండలాధ్యక్షుడు అశోక్, వెంకటేశం పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణతో ఉన్నత స్థాయికి చేరవచ్చు

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 27 : ఉచిత కంప్యూటర్ శిక్షణతో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరవచ్చని జాగృతి డిగ్రీ, పీజీ కళాశాలల కరస్పాండెంట్ సూర్యనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం టెక్స్ అకాడమీ ఆధ్వర్యంలో పట్టణంలోని జాగృతి కళాశాలలో బీఎస్సీ (డేటా సైన్స్), బీకాం(కంప్యూటర్ అప్లికేషన్స్), బీబీఏ(లాజిస్టిక్స్) విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సుల పోటీ పరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహించగా శిక్షణకు ఎంపికైన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులకు టెక్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పిస్తామని కంపెనీ మేనేజర్ మోహన్‌దాస్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మణిపాల్‌రెడ్డి, అకడమిక్ కో-ఆర్డినేటర్ నవీన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## శివాజీ విగ్రహ ఏర్పాటుకు విరాళం

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి 27 : శివాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న ఛత్రపతి శివాజీ విగ్రహం కోసం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కోరె భిక్షపతి మంగళవారం రూ.36 వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో శివాజీ యూత్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కోరె మల్లేశం, మజ్జిగ నరేశ్, సభ్యులు పాల్గొన్నారు.

## పుస్తెలతాడు చోరీ

ఆలేరు, ఫిబ్రవరి 27 : మహిళ మెడ నుంచి బంగారు పుస్తెలతాడు చోరీకి గురైంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. ఆలేరులోని పోచమ్మవాడకు చెందిన ఎగ్గిడి సిద్ధమ్మ మంగళవారం తెల్లవారుజామున ఇంటి పరిసరాల్లో పని చేస్తుండగా గుర్తుతెలియని వ్యక్తి సిద్ధమ్మ వెనుక నుంచి వచ్చి నోరు మూసి ఆమె మెడలోని 3.5 తులాల బంగారు పుస్తెలతాడును లాక్కెళ్లాడు. సిద్ధమ్మ కేకలు వేయడంతో ఇంట్లో ఉన్న ఆమె భర్త సాయిమల్లయ్య బయటకు వచ్చి దొంగను వెంబడించినప్పటికీ ఫలితం లేకపోయింది. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## సమస్యలు పరిష్కరించాలని ధర్నా

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 27 : అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని భారతీయ మజ్దూర్ సంఘ్ నేతలు మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, జిల్లా కార్యదర్శి జోగిరెడ్డి, స్వామి, శ్రీనివాస్‌రెడ్డి, రాజు, జలంధర్, అలెగ్జాండర్, శ్రీధర్‌రెడ్డి, పద్మ, మమత, పాల్గొన్నారు.

## దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలి : ఎంఎస్ఎఫ్

రాజాపేట, ఫిబ్రవరి 27 : దళిత నాయకుడిపై దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కాల్వపల్లిలో దాడిలో గాయపడిన మండల దళిత నాయకుడు ఇంజ నరేశ్‌ను పరామర్శించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రభాకర్, మహేశ్, బాలరాజు, శంకర్, శ్రీనివాస్, ప్రభాకర్, బాలరాజు పాల్గొన్నారు.

## అనుమానాస్పద వ్యక్తుల బైండోవర్

వలిగొండ, ఫిబ్రవరి 27 : చిన్న పిల్లలను ఎత్తుకెళ్తున్నారనే అనుమానంతో ఇద్దరు అపరిచిత వ్యక్తులను వెల్వర్తి గ్రామస్తులు మంగళవారం నిర్బంధించారు. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో ఇద్దరు కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తుండంతో గ్రామస్తులు వారిని బంధించి పోలీసులకు అప్పగించారు. వారు ఏపీలోని కర్నూలు జిల్లా జూపాడు బంగ్లాకు చెందిన ఇప్ప సత్య, ఆయన భార్య మంగమ్మగా గుర్తించారు. వీరు బతుకు దెరువు కోసం మదర్ ల్యాండ్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సొసైటీ పేరుతో ఓల్డేజ్ హోమ్ ఫర్ ఆర్ఫాన్స్ అనే సంస్థ కోసం ఊర్లు తిరుగుతూ విరాళాలు సేకరించి జీవనం గడుపుకొంటున్న వారు మంగళవారం గ్రామంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పిల్లలను ఎత్తుకెళ్తారేమో అన్న భయంతో గ్రామస్తులు బంధించి పోలీసులకు అప్పగించారు. అనంతరం వీరిని తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి వద్ద బైండోవర్ చేసినట్లు ఎస్ఐ మహేందర్ లాల్ తెలిపారు.

## నేడు మున్సిపల్ చైర్మన్ ఎన్నిక

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 27 : భువనగిరి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు జరుగనున్నట్లు ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ కొండల్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 35 మంది కౌన్సిలర్లు, ఒక ఎమ్మెల్యే ఉండగా, కోరం నెగ్గాలంటే 50 శాతం మంది కౌన్సిల్ సభ్యులు హాజరుకావాల్సి ఉంది. కాగా, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవి కోసం ఇప్పటికే కౌన్సిలర్లను క్యాంపునకు తరలించిన విషయం తెలిసిందే.

## పశువుల సంత బహిరంగ వేలం

బీబీనగర్, ఫిబ్రవరి 27 : మండలంలోని కొండమడుగు పశువుల సంతకు మార్చి 1న బహిరంగ వేలం నిర్వహించనున్నట్టు పంచాయతీ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-2025 సంవత్సరానికి సంబంధించి పశువుల సంతతోపాటు సైకిల్ మోటారు స్టాండ్ రుసుం వసూళ్ల బహిరంగ వేలాన్ని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనేవారు పశువుల సంత కోసం రూ.లక్ష డిపాజిట్ తోపాటు రూ.5 లక్షల విలువైన సాల్వెన్సీ సర్టిఫికెట్, సైకిల్ మోటార్ స్టాండ్‌కు రూ.10 వేల డిపాజిట్‌తోపాటు రూ.50 వేల సాల్వెన్సీ సర్టిఫికెట్‌ను 29/02/2024 న సాయంత్రం 4 గంటల్లోపు సమర్పించి వేలంలో పాల్గొనాలని సూచించారు.

## ఆర్థిక సాయం

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 27 : మండలంలోని వీరవెల్లి మాజీ ఎంపీటీసీ రేగు జంగయ్య(50) అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు పీఏసీఎస్ చందుపట్ల బ్యాంకు డివిడెండ్ నిధి నుంచి రూ.30 వేల ఆర్థిక సాయాన్ని బ్యాంకు సిబ్బంది మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## భువనగిరి మున్సిపాలిటీ యాప్‌పై అవగాహన

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 27 : ఏఎస్సీఐ సంస్థ సౌజన్యంతో భువనగిరి మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపాలిటీ యాప్‌పై ఆ సంస్థ ప్రతినిధి ఓంప్రకాశ్ మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ఈ యాప్‌లో పారిశుద్ధ్య సేవలతోపాటు సెప్టిక్ ట్యాంక్‌లను ఖాళీ చేయించడానికి ప్రత్యేకమైన లింకును అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ యాప్‌పై ప్రజలందరికీ అవగాహన కల్పించి డౌన్‌లోడ్ చేసుకుంటే ఏదైనా అవసరం ఏర్పడినప్పుడు యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే సమస్యను పరిష్కరించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఎస్‌సీఐ ప్రతినిధి అవినాశ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దొంగ బాబాలకు దేహశుద్ధి

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 27 : కష్టాలను తొలగించి మంచి జరిగేలా పూజలు చేస్తామని చేతి వాటం చూపిన దొంగబాబాలకు గ్రామస్తులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. మంగళవారం మండలంలోని మల్లాపురానికి ఇద్దరు వ్యక్తులు వచ్చి భిక్షాటన పేరుతో గ్రామంలో తిరుగుతూ ఒకరి ఇంట్లోకి ప్రవేశించారు. మంత్రాలు చేసి కష్టాలను తొలగిస్తామని మాటల్లో పెట్టి ఇంట్లో రూ. 2వేలు దొంగలించి వెళ్తుండగా గ్రామస్తులు పట్టుకుని దేహశుద్ధి చేసి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్బంధించారు. ఈ మేరకు పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటనా స్థలికి చేరుకున్న సీఐ రమేశ్ ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. సిద్దిపేట జిల్లా ఎల్లారెడ్డిపేటకు చెందిన షాదుల్, జహంగీర్‌గా గుర్తించామని, వారిని యాదగిరిగుట్ట తాసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు.

మోత్కూరు మండల గౌడ సంఘం నూతన కార్యవర్గం

## మోత్కూరు గౌడ సంఘం నూతన కమిటీ

మోత్కూరు, ఫిబ్రవరి 27 : మోత్కూరు మండల గౌడ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మంగళవారం పట్టణంలోని రామలింగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో గీత కార్మిక సొసైటీ అధ్యక్షుడు బీసు సత్తయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడిగా గుండగోని రామచంద్రుగౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా తండ సత్తయ్య, ఉపాధ్యక్షుడిగా బొడిగె మత్స్యగిరి, ప్రధాన కార్యదర్శిగా రాచకొండ బాలరాజు, సహాయ కార్యదర్శిగా భీమగాని నర్సయ్య, కోశాధికారిగా గనగాని కృష్ణతోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నికున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల గీత కార్మిక సొసైటీల అధ్యక్షులు మెరుగు యాదగిరి, వల్లందాసు లింగయ్య, పబ్బు హన్మయ్య, గంగపురం నర్సయ్య, బీసు యాదగిరి, సుదగాని పాండు, రాజయ్య, సుధాకర్, బుర్ర సంతు, బీసు సత్తయ్య పాల్గొన్నారు.

## రంజాన్ సరుకుల పంపిణీ

ముస్లింలకు రంజాన్ సరుకులు పంపిణీ చేస్తున్న సయ్యద్ రజా హుస్సేన్

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 27 : అల్‌ఇమాం విద్యా సంస్థ, వితంతువుల సంరక్షణ సంఘం అధ్యక్షుడు షహీద్ ఫహీం (హైదరాబాద్) సౌజన్యంతో మంగళవారం పట్టణంలోని పారిశ్రామిక వాడలో అల్ ఇమాం సంస్థ ఉపాధ్యక్షుడు సయ్యద్ రజా హుస్సేన్ 200 మంది ముస్లింలకు ఒక్కో కుటుంబానికి సుమారు రూ.2వేల విలువైన 5 కిలోల బియ్యం, 5 కిలోల గోధుమ పిండి, కిలో మంచి నూనె, పప్పు, చెక్కర, ఉప్పు, కారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో అందరితో సమానంగా పేదలు సైతం ఉపవాస దీక్షలు పాటించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యుడు సయ్యద్ అద్నాన్ రజా, షియా ముస్లిం సంఘం బోధకుడు షమ్స్ అబ్బాస్ నఖ్వీ, మత పెద్దలు పాల్గొన్నారు.

స్వపరిపాలనలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

చౌటుప్పల్ రూరల్, ఫిబ్రవరి 27 : మండలంలోని జైకేసారం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులు, అధికారులుగా విధులు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు భూపాల్‌రెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునంధ, అవనిజ, అనిత, శైలజ, విశ్రాంత ఉపాధ్యాయుడు మల్లేశం పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి తెలత్తకుండా చర్యలు చేపట్టాలి : ఎంపీడీఓ

బొల్లేపల్లిలో బోరు రిపేరు పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 27 : వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా